www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 114 | హైదరాబాద్ | ఆదివారం | 13-07-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు


## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ విజయం

సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విజయమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రిజర్వేషన్ ఫలాలను బీసీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ.. కాంగ్రెస్ బీసీ నేతలు శనివారం ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ‘‘తెలంగాణలో కులగణన చాలా పకడ్బందీగా చేశాం. ఇది దేశానికే ఉత్తమ మోడల్. ప్రజలు స్వచ్ఛందంగా కులగణనకు వివరాలు వెల్లడించారు. ఈ సమాచారాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసి భద్రపరిచాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు’’ అని తెలిపారు.





3

## ఉగ్ర గోదారి! భద్రచలం వద్ద ఉరకలు, పరుగులు..

- భద్రచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం
- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం
- ఇంద్రావతి, కాళేశ్వరం నుంచి భారీగా ఇన్‌ఫ్లో
- శబరిలోనూ పెరుగుతున్న వరద పోటు
- నేటి ఉదయం 41 అడుగులకు చేరిన ప్రవాహం
- 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక
- ఇన్‌ఫ్లో తీరును పరిశీలిస్తున్న కేంద్ర జలవనరుల సంఘం
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- భద్రాచలం, కొత్తగూడెంలో కంట్రోల్ రూంలు
- అత్యవసర స్థితిలో కాంటాక్ట్ కోసం హెల్ప్ లైన్
- నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్లు

# వడ్లు మింగేసిన సౌభాగ్య లక్ష్మి

## పెద్దపల్లిలో భారీ కుంభకోణం

మిల్లర్లకు నైవేద్యంగా సీఎంఆర్ ధాన్యం

టాస్క్ ఫోర్స్ దాడులతో బహిర్గతం

రెండు మిల్లులోనే 72 వేల క్వింటాళ్ల షార్టేజ్

మిల్లర్లతో కుమ్మక్కు అవుతున్న అధికారులు

పెద్దపల్లి జిల్లాలోనే 220 రైసు మిల్లులు

దాదాపు వెయ్యి కోట్లకు పైగా నష్టం ఉంటుందని అంచనా

లోతుగా విచారణ జరిపితే కళ్లు బైర్లు కమ్మడం ఖాయం



3

## ఇది పనిచేసే ప్రభుత్వం కాదు..

### వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే..!

రాష్ట్రానికి కంటే ఢిల్లీకి ఎక్కువ సమయం

హామీలు గాలిలో కలిసిపోయాయి...

ప్రజలు మోసపోయారు

ఇది పనిచేసే ప్రభుత్వం కాదు.. వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే : కవిత



2

## న్యాయవ్యవస్థలో ఇప్పుడు ఏఐని ఉపయోగించుకోవచ్చు..

మన దేశం లీగల్ ఛాలెంజెస్ ఎదుర్కొంటుందని తెలుసు

న్యాయవ్యవస్థలో ఇప్పుడు ఏఐని ఉపయోగించుకోవచ్చు

విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలను అప్పులపాలు చేయకండి

విదేశీ డిగ్రీలతో మన టాలెంట్ పెరుగుతుంది అనుకోవద్దు

మనమేంటో మన పనే చెబుతుంది.. మన దేశంలో నాణ్యమైన న్యాయవిద్య ఉంది :సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి



2

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ

సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి

రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన



2

## రిజర్వేషన్లపై సర్కారు పీటముడి.. అడుగడుగునా గందరగోళం

చట్టాలు.. కోర్టు తీర్పులు.. నిబంధనలకు పూర్తి విరుద్ధం

ఆగమేఘాల మీద ఇంటింటి సర్వే

ఇష్టారీతిన జీవోలు.. మార్గదర్శకాలు

హైకోర్టు మొట్టికాయలతో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు

హడావుడిగా రిజర్వేషన్‌పై నివేదికలు

అసంబద్ధంగా అసెంబ్లీలో బిల్లులు

ఢిల్లీలో ధర్నా పేరిట డ్రామాలు

కేంద్రంపై నెపం మోపే యత్నం

తాజాగా ఆర్డినెన్స్ జారీ ప్రకటనలు




2


బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది..

## రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

ఆర్డినెన్స్ కు గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్

జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్



2

## రూకల్లోతు కష్టాల్లో మెట్రో!

ఈ ఏడాది నష్టాలు రూ.625.88 కోట్లు

మొత్తం నష్టాలు రూ.6,605.51 కోట్లు

4.5 లక్షలకు తగ్గిన ప్రయాణికులు



2

# ఇది పనిచేసే ప్రభుత్వం కాదు.. వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే..!

- రాష్ట్రానికి కంటే ఢిల్లీకి ఎక్కువ సమయం
- హామీలు గాలిలో కలిసిపోయాయి... ప్రజలు మోసపోయారు
- ఇది పనిచేసే ప్రభుత్వం కాదు.. వెంటే ఉండి పని చేయించుకోవాల్సిందే : కవిత



హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.

రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# న్యాయవ్యవస్థలో ఇప్పుడు ఏఐని ఉపయోగించుకోవచ్చు..

- మన దేశం లీగల్ ఛాలెంజెస్ ఎదుర్కొంటుందని తెలుసు
- న్యాయవ్యవస్థలో ఇప్పుడు ఏఐని ఉపయోగించుకోవచ్చు
- విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలను అప్పులపాలు చేయకండి
- విదేశీ డిగ్రీలతో మన టాలెంట్ పెరుగుతుంది అనుకోవద్దు
- మనమేంటో మన పనే చెబుతుంది.. మన దేశంలో నాణ్యమైన న్యాయవిద్య ఉంది :సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి



హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు భారత ప్రధాన న్యాయమూర్తి (CJI) జస్టిస్ బీఆర్ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సింహ, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, "మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు , న్యాయ సేవలో ఉన్నవారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం," అన్నారు.

"న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుంది," అని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, "మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదు," అని చెప్పారు.

"మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- ఆర్డినెన్స్ కు గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్
- జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్

హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడమంటే బీసీలను మరోసారి మోసగించడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని... ఆ బిల్లుపై ఏమీ తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రపతి వద్ద 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకొస్తే... ఆ ఆర్డినెన్స్ కి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. జనాభా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలోని కమిషన్ బాధ్యతలను ఎందుకు సక్రమంగా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# రిజర్వేషన్లపై సర్కారు పీటముడి.. అడుగడుగునా గందరగోళం

- చట్టాలు.. కోర్టు తీర్పులు.. నిబంధనలకు పూర్తి విరుద్ధం
- ఆగమేఘాల మీద ఇంటింటి సర్వే
- ఇష్టారీతిన జీవోలు.. మార్గదర్శకాలు
- హైకోర్టు మొట్టికాయలతో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు
- హడావుడిగా రిజర్వేషన్‌పై నివేదికలు
- అసంబద్ధంగా అసెంబ్లీలో బిల్లులు
- ఢిల్లీలో ధర్నా పేరిట డ్రామాలు
- కేంద్రంపై నెపం మోపే యత్నం
- తాజాగా ఆర్డినెన్స్ జారీ ప్రకటనలు

హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

'అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రస్తుతమున్న 23శాతం రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతాం'.. ఇదీ కాంగ్రెస్ ఇచ్చిన హామీ. కానీ గడచిన 18 నెలల కాలంలో దానిని అమలు చేయాలనే చిత్తశుద్ధి హస్తం పార్టీలో ఏ కోశానా లేకుండా పోయింది. కమిషన్ల నియామకం.. ఇంటింటి సర్వే నిర్వహణ.. నివేదికలు.. అసెంబ్లీలో బిల్లుల ఆమోదం వరకూ ప్రభుత్వం వ్యవహరించిన తీరే ఇందుకు అద్దం పడుతున్నది. అంతేకాదు, కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, అది కాదంటే పార్టీ పరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని ఒకసారి, రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని మరోసారి, ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ఇప్పుడు.. ఇలా పూటకో మాట చెప్తూ రిజర్వేషన్ల అంశాన్ని పూర్తిగా గందరగోళం చేస్తున్నది. కాంగ్రెస్ అనుసరించిన విధానాల ఫలితంగా అనేక న్యాయపరమైన సవాళ్లు ఎదురవడమే కాదు, చివరికి ఉన్న రిజర్వేషన్లే దక్కకుండా పోయే ప్రమాదం వచ్చిపడిందన్న ఆందోళన బీసీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ విధాన రహిత, లోపభూయిష్ట మార్గదర్శకాలతో రిజర్వేషన్ల అంశం పీటముడిగా మారింది.

**ఆది నుంచీ నిబంధనలకు విరుద్ధంగానే**

బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ, ఇంటింటి సర్వేపై రేవంత్ సర్కారు ఆది నుంచీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పినా రాష్ట్రవ్యాప్తంగా జనాభా గణననే నిర్వహించింది. అయితే గణాంకాల సేకరణ చట్టం 2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంది. 1952 రిజిస్ట్రార్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వశాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించడంపాటు, నోడల్ ఆఫీసర్‌ను, కమిషన్‌కు సెక్రటరీని నియమించాల్సి ఉంటుంది. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీగా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సర్వే ప్రశ్నావళి రూపకల్పనకు సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. సేకరించిన డేటాను కూడా అందుబాటులో ఉన్న ప్రామాణికమైన డాటాను ఓటర్, ఆధార్ జాబితాలు, రేషన్‌కార్డుదారులు తదితర వాటితో విశ్లేషించాల్సి ఉంది.

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంది. చివరికి అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుది నివేదికను రూపొందించాలి. క్యాబినెట్ ఆమోదం పొందాల్సి ఉంది. తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణలోకి తీసుకునే అవకాశముంటుందని న్యాయకోవిదులు, నిపుణులు, బీసీ మేధావులు చెప్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ నిబంధనలన్నింటికీ తిలోదకాలిచ్చింది. సర్వే బాధ్యతలను ప్రత్యేక కమిషన్‌కు కాకుండా, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు పూర్తిగా అప్పగించింది. ఈ మేరకు జీవో 18ని విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టమైన వివరాలను ఎక్కడా పేర్కొనలేదు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే (సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కులాల వారీగా) అని మాత్రమే పేర్కొన్నది. ఎందుకోసం చేస్తున్నామనేది ఎక్కడా పేర్కొనలేదు. క్యాబినెట్, ఆపై అసెంబ్లీలో చేసిన తీర్మానాలను మాత్రమే రెఫరెన్స్‌గా ఇచ్చింది. కానీ సమగ్ర ఇంటింటి సర్వే కోసం బీసీ సంక్షేమశాఖ మార్చి నెలలో జారీచేసిన జీవో 26ను మాత్రం ఎక్కడా రిఫర్ చేయలేదు. అంతేకాకుండా బీసీ కమిషన్‌కు టీవోఆర్‌లను నిర్దేశిస్తూ జీవోలను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా బీసీ కమిషన్‌కే బీసీ రాజకీయ రిజర్వేషన్ల స్థిరీకరణ బాధ్యతలను సర్కారు అప్పగించింది. ఆ తరువాత హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చి, అక్షింతలు వేశాకే, నిబంధనల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం గమనార్హం. ఇదీ ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనంగా నిలుస్తుంది.

**తప్పుల తడకగా సర్వే.. గణాంకాలన్నీ గోప్యం**

రాష్ట్ర ప్రభుత్వం నిరుడు నవంబర్ 6 నుంచి 26 వరకు తొలిదశ ఇంటింటి సర్వేను నిర్వహించింది. ఎన్యుమరేటర్లకు ఎలాంటి జనాభా సమాచారాన్ని, సర్వే చేపట్టాల్సిన ఇండ్లకు సంబంధించిన వివరాలను అందివ్వలేదు. కేవలం సర్వే పత్రాలను మాత్రమే అందజేసింది. ఎన్యుమరేటర్లే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులు చెప్పిన కులం, వృత్తి, ఆస్తులు, ఆదాయ వివరాలనే నమోదు చేసుకున్నారు. ఆ వివరాలు సరైనవేనా? కాదా? అనేది క్షేత్ర స్థాయిలోనే కాదు పైస్థాయిలోనూ తెలుసుకున్న దాఖలాల్లేవు. సూటిగా చెప్పాలంటే పూర్తిగా గృహ యజమానులు ఇచ్చే సమాచారం మీదనే ఆధారపడి వివరాలను సేకరించారు. అటు తరువాత ప్రభుత్వం సర్వే నివేదికను ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం జనాభా 3.7 కోట్ల మంది కాగా, వారిలో 16 లక్షల మంది (3.1శాతం) సర్వేలో పాల్గొనలేదని, మిగతా 3.54కోట్ల మంది వివరాలను సేకరించినట్టు నివేదించింది. అందులో బీసీ జనాభా 46.25 శాతం, ముస్లిం బీసీలు 10.08 శాతం, ఓసీ 15.79 శాతం, ఎస్టీలు 10.45 శాతంగా నిర్ధారించింది. కానీ పట్టణ జనాభా, గ్రామీణ జనాభా ఎంత? వృద్ధులు ఎందరు? యువకులు ఎందరు? విద్యార్థులు ఎందరు? దివ్యాంగులు ఎందరు? క్యాటగిరీల వారీగా వివరాలను స్థూలంగానైనా ప్రకటించలేదు. అంతేకాదు ప్రస్తుతం స్థూలంగా వెల్లడించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు జనాభా తరహాలో జిల్లాల వారీగా కూడా ప్రభుత్వం గణాంకాలను వెల్లడించలేదు. కేవలం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గణాంకాలే వెల్లడించి మేం చెప్పిందే లెక్క అన్నచందంగా వ్యవహరించింది. అసెంబ్లీలో ఆ గణాంకాలను వెల్లడించి తీర్మానం చేసింది. గణాంకాలపై విమర్శలు రావడంతో ప్రభుత్వం 2025 ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీవరకు రీ సర్వేను నిర్వహించింది. ఈ క్రమంలో మరో 21వేల కుటుంబాల వివరాలను సేకరించింది. ఇప్పుడైనా వెల్లడించిందా అంటే అదీ లేకుండా పోయింది. ఇప్పటికీ కులాలు, ఉపకులాల వారీగా జనాభా లెక్కలను ప్రకటించలేదు. కేవలం స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది.




**ఇష్టారాజ్యంగా బిల్లులు ఆమోదం**

ఇదిలా ఉంటే బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశంల్లో 2 బిల్లులను ప్రవేశపెట్టింది. అందులోనూ ఇష్టారీతినే వ్యవహరించింది. బిల్ నంబర్ 3 ద్వారా విద్య, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించింది. అయితే వాస్తవంగా జాతీయస్థాయిలో 1993లో బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేశారు. ఆ చట్టాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు యథాతథంగా అమలు చేసేందుకు చట్టాలు రూపొందించుకున్నాయి. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర బీసీ కమిషన్లను ఏర్పాటు చేసుకున్నాయి. ఇక బీసీ కమిషన్లు చేయాల్సిన విధులు ఏమిటంటే, ఓబీసీ వర్గాల రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేయడం. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో అమలు చేస్తున్న 27శాతం రిజర్వేషన్లను పర్యవేక్షించడం, సమీక్షించడం. అదేవిధంగా బీసీ కులాల జాబితాల్లో గ్రూపుల్లో ఒక కులాన్ని చేర్చడం, లేదంటే తొలగించడానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు సిఫారసులు చేయడం ప్రధాన విధులు. కానీ ప్రస్తుతం బీసీ కమిషన్ నివేదిక లేకుండానే బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేయడం కొసమెరుపు. ఇక బిల్ నంబర్ 4 ద్వారా రాజకీయ రిజర్వేషన్లను పెంచింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అంటూ బిల్లులో ఉటంకించింది.

విద్యా, ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్ల కల్పనకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం చేసి, సిఫారసులు చేసేందుకు ఎక్కడా అధికారాలు లేవు. ప్రభుత్వం కూడా ఆ మేరకు డెడికేటెడ్ కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేయకపోవడం గమనార్హం. అయినప్పటికీ డెడికేటెడ్ కమిషన్ నివేదికనే ప్రామాణికంగా తీసుకుని చట్టాన్ని రూపొందించడం ప్రభుత్వ చిత్తశుద్ధిలేమికి అద్దం పడుతున్నది. ప్రభుత్వం అనుసరించిన విధానాలతో మొత్తంగా గందగోళంగా మారింది. ఇదిలా ఉంటే బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ సమర్పించిన నివేదికలను సైతం ప్రభుత్వం ఇప్పటికీ బహిర్గతపరచలేదు. అంతేకాదు కమిషన్ కేవలం పంచాయతీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల స్థిరీకరణకు సంబంధించిన నివేదికనే తెప్పించుకుంది. మున్సిపాల్టీలకు సంబంధించిన నివేదికను ఇప్పటికీ ఆ కమిషన్ ఇవ్వలేదని విశ్వసనీయ సమాచారం. కానీ ప్రభుత్వం ఆ ఒక్క నివేదికనే ఆధారంగా పంచాయతీ, మున్సిపాల్టీలకు రిజర్వేషన్లు వర్తించేలా చట్టం చేసింది. ఇప్పటికీ కమిషన్ ఇచ్చిన నివేదికలను కూడా బయటపెట్టలేదు. అంతేకాదు రీసర్వే గణాంకాలను డెడికేటెడ్ కమిషన్‌కు ప్రభుత్వం అందించిందా? లేదా? కమిషన్ నుంచి మరోసారి నివేదికను తీసుకున్నారా? లేదా? అనేదానిపై సర్కారు ఎలాంటి స్పష్టతనివ్వలేదు. అదీగాక తాజాగా చేసిన చట్టంలో బీసీ రిజర్వేషన్లలో ఏ క్యాటగిరీ వాటా ఎంతనేది కూడా సర్కారు ప్రకటించలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే అశాస్త్రీయంగా, అహేతుకమైన గణాంకాలతో, అశాస్త్రీయ పద్ధతులతో కావాలనే చట్టాన్ని చేసి మమ అనిపించుకున్నది తప్ప మరేమీ లేదు.

**కులగణన చెల్లబోదని తేల్చి చెప్పిన కేంద్రం**

రాష్ట్రాలు నిర్వహించిన, నిర్వహిస్తున్న కులగణన సర్వేలకు పారదర్శకత లేదని కేంద్ర క్యాబినెట్ సూపర్ కమిటీగా పేరొందిన ప్రధాని మోదీ నేతృత్వంలోని రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీపీఏ) ఇటీవల తేల్చిచెప్పింది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని నొక్కిచెప్పింది. రాజకీయ కారణాలతోనే చేపట్టారని కుండబద్దలు కొట్టింది. రాష్ట్రాలు నిర్వహించే కులగణన సర్వేలకు పారదర్శకత కానీ, ఆ గణాంకాలకు సాధికారత కానీ ఉండబోదని కుండబద్దలు కొట్టిమరీ చెప్పింది. త్వరలో దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. అందుకు అనుగుణంగానే కేంద్రం ఇటీవలనే కులగణన షెడ్యూల్‌ను సైతం ప్రకటించింది.

**పూటకో మాట..**

ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లపై పూటకో మాట చెప్తున్నది. బీసీ బిల్లులు ఆమోదానికి చేపట్టాల్సిన న్యాయపరమైన ప్రక్రియను చేపట్టలేదు. కానీ వెంటనే ఆ బిల్లులను కేంద్రం ఆమోదించి 9వ షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ ఎత్తుకుంది. అనుకూల బీసీ సంఘాలను వెంటపెట్టుకుని పోయి ఢిల్లీలో ధర్నా నిర్వహించింది. బిల్లులు చేశాం.. బాధ్యత తీరింది.. కేంద్రం ఆమోదిస్తే అమలు చేస్తాం.. అన్న రీతిలోనే వ్యవహరించింది. ఆ తరువాత రాజ్యాంగబద్ధంగా కాకపోతే పార్టీ పరంగానైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ ఇప్పటివరకు బిల్లుల ఆమోదానికి ఎలాంటి చర్య చేపట్టలేదు. తాజాగా ఆర్డినెన్స్ ద్వారా బిల్లులను అమలు చేయాలని, బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయించారు. వాస్తవంగా రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదు. తీసుకున్నా అవి చెల్లబోవని న్యాయనిపుణులు చెప్తున్నారు. కానీ ప్రభుత్వం పూటకోమాట చెప్తూ రిజర్వేషన్ల ప్రక్రియ మొత్తాన్ని పీటముడిగా మార్చింది. గందరగోళ పరిస్థితి సృష్టించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదిడ్డంగా అనుసరించిన విధానాలు, జారీ చేసిన మార్గదర్శకాలు, ఉత్తర్వులతో బీసీ రిజర్వేషన్ల చట్టాలకు న్యాయచిక్కులు తప్పవని బీసీ మేధావి వర్గాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నారు. బీహార్‌తోపాటు, మహారాష్ట్ర ఉదంతాలను ఉదహరిస్తున్నారు. సుప్రీంకోర్టు గతంలో విధించిన 50శాతం కోటా పరిమితిని సంగతేమో కానీ సర్వే గణాంకాలే ప్రామాణికత లేకుండా పోయాయని వివరిస్తున్నారు.

# రూకల్లోతు కష్టాల్లో మెట్రో!

- ఈ ఏడాది నష్టాలు రూ.625.88 కోట్లు
- మొత్తం నష్టాలు రూ.6,605.51 కోట్లు
- 4.5 లక్షలకు తగ్గిన ప్రయాణికులు

హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

హైదరాబాద్ మెట్రోరైల్ రూకల్లోతు కష్టాల్లో కూరుకుపోతోంది. ఆదినుంచీ నష్టాల బాటలోనే పరుగులు తీస్తోంది. ఇప్పటివరకు మొత్తం రూ.6,605.51 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.625.88 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైల్ వార్షిక నివేదికలో వెల్లడించింది. తాజా గణాంకాల ప్రకారం ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైల్ మొత్తం ఆదాయం రూ.1,108.54 కోట్లు కాగా, మొత్తం నిర్వహణ ఖర్చు రూ.1,734.45 కోట్ల వరకు నమోదైంది.

పన్ను చెల్లింపుల అనంతరం వార్షిక నష్టం రూ.625.88 కోట్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. నగరంలో నాగోల్-రాయదుర్గం, ఎల్‌బీనగర్- మియాపూర్, ఎంజీబీఎస్-జేబీఎస్‌ల మధ్య ప్రస్తుతం 57 రైళ్లు నడుస్తున్నాయి. రోజుకు వెయ్యి ట్రిప్పులకు పైగా తిరుగుతున్నాయి. గతేడాది వరకు సుమారు 4.85 లక్షల మందికి పైగా ప్రయాణం చేశారు. ఈ ఏడాది మెట్రో ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం రోజుకు 4.5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నాగోల్- రాయదుర్గం, ఎల్‌బీ నగర్- మియాపూర్ రూట్లలోనే ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి.



# ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

- తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ
- సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన



హైదరాబాద్ జూలై 12 (సిద్దిపేట పవర్):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.



# ఉగ్ర గోదారి!

## భద్రచలం వద్ద ఉరకలు, పరుగులు ....

- భద్రచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం
- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం
- ఇంద్రావతి, కాళేశ్వరం నుంచి భారీగా ఇన్‌ఫ్లో
- శబరిలోనూ పెరుగుతున్న వరద పోటు
- నేటి ఉదయం 41 అడుగులకు చేరిన ప్రవాహం
- 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక
- ఇన్‌ఫ్లో తీరును పరిశీలిస్తున్న కేంద్ర జలవనరుల సంఘం
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- భద్రాచలం, కొత్తగూడెంలో కంట్రోల్ రూంలు
- అత్యవసర స్థితిలో కాంటాక్ట్ కోసం హెల్ప్ లైన్
- నిరంతరం పర్యవేక్షివేస్తున్న జిల్లా కలెక్టర్లు

**హైదరాబాద్ జూలై 12 (ప్రజాక్షేత్రం):** వానాకాలం వచ్చిందంటే అందరి చూపు భద్రాచలం వద్ద గోదావరి వరద పైనే ఉంటుంది. ప్రతి ఏడాది ఈ సమయంలో గోదావరికి వరద పోటెత్తుతుంది. ముఖ్యంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో గోదావరి నదీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చినుకు పడితే చాలు ఎటునుంచి ముంపొచ్చి ముంచేస్తుందోనని పరీవాహక ప్రాంతవాసులు ఆందోళన చెందుతారు. ఎగువనున్న ఇంద్రావతి, కాళేశ్వరం వైపు నుంచి వరద రావటంతో పాటు దిగువనున్న శబరి పోటెత్తితే వరద ముంచెత్తడం ఖాయం. ప్రస్తుతానికి హెచ్చరిక స్థాయిలో ప్రవాహం లేకపోయినా ఐదు దశాబ్దాల వరదల సరళిని పరిశీలిస్తే.. జులైలోనూ పలుసార్లు గోదావరి కల్లోలం సృష్టించిందని తెలుస్తోంది.

**క్రమేణా పెరుగుతున్న నీటిమట్టం..**

జూన్ నుంచి గోదావరిలో జలకళ కనిపిస్తోంది. తీరంవెటం వర్షపాతం నమోదును చూసి నీటిమట్టం హెచ్చుతగ్గులకు గురవుతోంది. రెండ్రోజుల క్రితం 24 అడుగులు ఉండగా ఆ తర్వాత తగ్గుముఖం పట్టి 23అడుగులకు చేరింది. మళ్లీ కాళేశ్వరం వైపు నుంచి వరద తాకిడి ఎక్కువటంతో గురువారం రాత్రి 29 అడుగులకు నీటిమట్టం పెరిగింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు 34 అడుగులు ఉండగా సాయంత్రం 4 గంటలకు 36.6 అడుగులకు చేరింది. శనివారం భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం మరింత పెరుగుతూ.. ఉదయం 9 గంటలకు 40.9 అడుగులకు చేరింది. ఉదయం 10 గంటలకు 41 అడుగులకు నీటిమట్టం చేరుకుంది.

**నిలిచిన రాకపోకలు..**

విస్తా కాంప్లెక్స్ స్లూయాస్ నుంచి మురుగునీటిని మోటార్ల ద్వారా నదిలోకి తోడేందుకు కట్టపై పైపులు అమర్చారు. ఇటువైపు వాహనాల రాకపోకలను నిలిపేశారు. వరద ఉద్ధృతి ఇంకొంత పెరుగుతుందని కేంద్ర జలసంఘం అంచనా. 43 అడుగులకు నీటిమట్టం చేరితే మొదటి ప్రమాదక హెచ్చరిక అమల్లోకి రానుంది. 48 అడుగులకు రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు మూడో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుందని అన్నారు.

**దుమ్ముగూడెం వద్ద 18 అడుగులు..**

దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద గోదావరి నటి నీటిమట్టం దాదాపు 18 అడుగులకు చేరుకుంది. సున్నంబట్టి ప్రధాన ఆనకట్ట వద్ద ఉద్ధృతంగా వరదనీరు ప్రవహిస్తోంది. వరద నీరు దుమ్ముగూడెం మినీ హైడల్ ప్రాజెక్టుకు చుట్టుముట్టింది. పర్ణశాల వద్ద స్నానఘట్టాలు మునిగిపోయాయి. సీతవాగులో సీతమ్మవారి నార చీరల ప్రదేశం, స్వామివారి సింహాసనం, సీతమ్మ విగ్రహం నీటమునిగాయి. భద్రాచలం వద్ద గోదావరి వరద ఉద్ధృతిని ఎస్పీ రోహిత్‌రాజు పరిశీలించారు.

**ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి :**

- చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, దివ్యాంగులను సురక్షితంగా ఉంచాలి.
- నిత్యావసర సరకుల కొరత రాకుండా చూడాలి.
- జీవాలను మెరక ప్రాంతాలకు తరలించాలి.
- వరద ప్రమాదకరంగా ఉంటే పర్యాటకులు, భక్తులు నదిలోకి స్నానాలు ఆచరించకుండా చర్యలు తీసుకోవాలి.
- అదే క్రమంలో బ్రిడ్జిపై సెల్ఫీలు దిగకుండా నిఘా పెంచాలి.
- వరద ఉద్ధృతి నేపథ్యంలో పునరావాస కేంద్రాలు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, పడవలు బృందాలను సిద్ధంగా ఉంచుతారు.

# పిడుగుపాటుకు గురై పాడి ఆవు మృతి

**నంగునూరు, జూలై 12 (సిద్దిపేట పవర్)**

పిడుగు పాటుకు గురై ఓ పాడి ఆవు మృతి చెందిన సంఘటన నంగునూరు మండల పరిధిలో అక్కెనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు నాగారపు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి రోజు మాదిరిగానే వ్యవసాయ భావి వద్ద ఆవు షెడ్డులో కట్టేసి ఉంచడం జరిగిందని, శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెంది ఉందని తెలిపారు. శనివారం రాత్రి పిడుగుపాటు గురై ఆవు మృతి చెందిందని



బాధితుడు కృష్ణ తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**సిద్ధిపేట పవర్ న్యూస్ జూలై 12**

సిద్ధిపేటలో శనివారం నాడు ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సిద్ధిపేట లో కోటి లింగేశ్వర దేవాలయం వద్ద జరిగిన ఇట్టి కార్యక్రమం లో భాగంగా నూతన కార్యవర్గంని ఎన్నుకోవడం జరిగింది. ఆపరేటర్ల ఎదుర్కుంటున్న సమస్యల మీద సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు పాల్గొన్నారు.




# వడ్లు మింగేసిన సౌభాగ్య లక్ష్మి

- పెద్దపల్లిలో భారీ కుంభకోణం
- మిల్లర్లకు నైవేద్యంగా సీఎంఆర్ ధాన్యం
- టాస్క్ ఫోర్స్ దాడులతో బహిర్గతం
- రెండు మిల్లులోనే 72 వేల క్వింటాళ్ల షార్టేజ్
- మిల్లర్లతో కుమ్మక్కు అవుతున్న అధికారులు
- పెద్దపల్లి జిల్లాలోనే 220 రైసు మిల్లులు
- దాదాపు వెయ్యి కోట్లకు పైగా నష్టం ఉంటుందని అంచనా
- లోతుగా విచారణ జరిపితే కళ్లు బైర్లు కమ్మడం ఖాయం

**పెద్దపల్లి, జూలై 08(ప్రజాక్షేత్రం):** పెద్దపెల్లి జిల్లాలో అతిపెద్ద కుంభకోణం వెలుగు చూసింది.. సీఎంఆర్ ధాన్యం రైస్ మిల్లర్ల పాలిట వరంగా మారింది.. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బియ్యంగా మార్చేందుకు రైస్ మిల్లర్లకు ఇస్తే.. వాటిని అప్పనంగా అమ్ముకుంటున్నారు. టాస్క్ ఫోర్సు దాడుల్లో కేవలం రెండు మిల్లుల్లో 72,000 క్వింటాళ్ల వడ్లు ఉండాల్సిన దానికంటే తక్కువగా ఉన్నాయి అంటే ఏ మేర కుంభకోణం జరిగిందో అర్థమవుతోంది. రెండు మిల్లులో 23 కోట్ల 71 లక్షల రూపాయల ధాన్యం షార్టేజ్ ఉందని రాష్ట్ర సివిల్ సప్లయిస్ అధికారి ప్రభాకర్ రావు తెలియజేయడం కుంభకోణాన్ని బహిర్గతం చేసింది.

**కస్టమ్ మిల్లింగ్‌లో మొత్తం స్వాహా..**

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్‌లో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు మిల్లుల నుంచి తరలిస్తున్న అయిదు లారీల ధాన్యాన్ని పట్టుకొని విచారణలో భాగంగా రెండు మిల్లులో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విస్తుపోయే నిజాలు బహిర్గతమయ్యాయి. సాయి మహాలక్ష్మి రైస్ మిల్‌కు 2023 24 యాసంగి సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన 80,966 క్వింటాళ్ల ధాన్యాన్ని కేటాయించింది. దీనికి 35వేల క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి అందజేయాల్సి ఉంది. అయితే.. కేవలం 10వేల 84 క్వింటాళ్ల బియ్యం మాత్రమే అందించారు. మిల్లులో 64,922 క్వింటాళ్ల వడ్లు నిల్వ ఉండాల్సి ఉండగా అధికారుల తనిఖీల్లో కేవలం 3266 క్వింటాళ్ల వడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇంకా 61,653.57 క్వింటాళ్ల వడ్లు షార్టేజ్ రావడంతో మిల్లు యాజమాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం అమ్ముకున్నట్లు బహిర్గతమైంది.

**220 మిల్లుల్లోనూ ఇదే తీరు..**

మరో మిల్లు సౌభాగ్య లక్ష్మికి యాసంగి సీజన్‌లో 31,060 క్వింటాళ్ల వడ్లు కేటాయించగా.. ప్రభుత్వానికి 21,190 క్వింటాళ్ల బియ్యం అందించాల్సి ఉంది. కానీ, కేవలం 5,151 క్వింటాళ్ల బియ్యం మాత్రమే అందజేశారు. 23,500 క్వింటాళ్ల వడ్లు మిల్లులో ఉండాల్సి ఉండగా అధికారుల తనిఖీల్లో 10,880.14 క్వింటాళ్ల వడ్లు మాత్రమే ఉండడంతో అసలు కుంభకోణం



బహిర్గతమైంది. ఈ రెండు మిల్లుల్లో 72,533.71 క్వింటాళ్ల వడ్లు కనబడకుండా పోయాయి. దీని విలువ దాదాపు ₹23,71,36,972 అని అధికారులు తెలియజేశారు. రెండు మిల్లుల్లోనే 23 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందంటే పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 220 మిల్లుల్లో ఎన్ని కోట్ల క్వింటాళ్ల వరి ధాన్యం మిల్లర్లు అమ్ముకున్నారో పూర్తిగా తెలియాలంటే అధికారులు లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

**సంఘం పెద్దమనిషి నుంచే దందా షురూ..**

దాదాపు ప్రతి రైస్ మిల్లులో ఉండాల్సిన వడ్లు లేవని విశ్వసనీయ వర్గాల సమాచారం. సీఎంఆర్ కింద కేటాయించిన వేలాది కోట్ల రూపాయల అవార్డులు మిల్లర్లు అప్పనంగా అమ్ముకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యాసంగి, వానాకాలం సీజన్లలో కేటాయించిన అవార్డులు బియ్యంగా మార్చి ఇవ్వని రైస్ మిల్లర్లకు కూడా ఈసారి పెద్ద మొత్తంలో వడ్లు తిరిగి కేటాయించడంపై అనేక అనుమానాలున్నాయి. అధికారులు మిల్లర్లతో కొమ్ముకై చేతివాటం ప్రదర్శించి నిబంధనలను తుంగతుర్తి కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు కట్టబెట్టారు. టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులతో ఈ వడ్ల కుంభకోణం తేటతెల్లమైందే తప్ప స్థానిక అధికారులు ఈ కుంభకోణాన్ని వెలుగు తీయ లేదంటేనే వారు చేతివాటం ప్రదర్శించారానేందుకు నిదర్శనం. పెద్దపెల్లి జిల్లాలోని సంఘం పెద్దమనిషిగా చెప్పుకునే రైసు మిల్లర్ ఒక్కరే 150 కోట్లకు పైగా వడ్లను అమ్ముకున్నట్లు సమాచారం. రాష్ట్రస్థాయి సివిల్ సప్లై అధికారులు పెద్దపల్లి జిల్లాలోని రైస్ మిల్లులపై దాడులు నిర్వహించి లోతైన విచారణ చేపడితే 1000 కోట్ల కుంభకోణం బహిర్గతమయ్యే అవకాశాలున్నాయి.

# దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కీర్తి రాజ్ ను సన్మానం చేసిన అఖిల రాజ్ పౌండేషన్ బృందం

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై. 12 ప్రతినిధి**

దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కీర్తి రాజ్ ను శనివారం అఖిల రాజ్ పౌండేషన్ బృందం కలిసి మెమోంటల్ అందజేసి శాలువతో సన్మానం చేశారు. ఈ అఖిల రాజ్ పౌండేషన్ బృందం ఇనుప రవి,బీమరి రాజు, బాలశేఖర్,కంకణాల చంద్రం, విజయ్,మహెష్,అహోబిలం వెంకటేశ్వర్లు,జోగు సాగర్ అనిల్,స్వామి,పలువురు ఉన్నారు.






# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక జనంతోడు న్యూస్ జూలై జూలై 12 ప్రతినిధి**

దౌల్తబాద్ మరియు రాయపోల్ మండలం పరిధిలోనీ ముబారస్ పూర్ రైతు వేదికలో వివిధ గ్రామలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఈరోజు అందజేశారు. మొత్తంగా 6,38,500/రూపాయల విలువ చేసిన ముఖ్యమంత్రి సహాయనిది(CMRF) చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేయించగా ఈరోజు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో దౌల్తాబాద్ & రాయపోల్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంభీర్ పూర్ లో మహంకాళి బోనాల జాతర

**దుబ్బాక జనంతోడు న్యూస్ జూలై 12 ప్రతినిధి** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో మహంకాళి బోనాల జాతర శనివారం సాయంత్రం బోనాల ఊరేగింపుతో ఈ బోనాల జాతర జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆశానోల దేవా గౌడ్. ఉపాధ్యక్షులు నీరటి బాబు . సెక్రెటరీ చింతు మైసయ్య. ప్రధాన కార్యదర్శి బట్టు రమేష్.ఆధ్వర్యంలో మహంకాళి బోనాల జాతర సికింద్రాబాద్ లో జరిగే మాదిరిగానే ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల జాతరకు వివిధ జిల్లాలకు నుంచి ప్రజలు భారీగా వచ్చి బోనాల జాతరను విజయవంతం చేయడం జరుగుతుందని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో. అనంతరం ఆదివారం రోజు ఉదయం పోతురాజులచే ఆటపాటలతో మాంకాలమ్మ వారికి ఓడి బియ్యం పోయడం జరుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు భక్తులు వివిధ కులాల అధ్యక్షులు మహిళా సంఘాల అధ్యక్షులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అని వారు తెలిపారు.



# ఎస్సీ లకు 18 శాతం రిజర్వేషన్ లను పెంచండి.

**రాష్ట్ర మంత్రులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విన్నపం**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 12**

జనాభా దామాషా ప్రకారం ఎస్సీ లకు 18 శాతం రిజర్వేషన్ లను పెంచాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. శనివారంనాడు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసి రిజర్వేషన్ లను పెంచాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రత్మకమైన సామాజిక కుల గణన సర్వే చెపట్టిందన్నారు.బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం పెంచడాని ఆర్డినెన్స్ జారి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చారిత్రత్మకమైన నిర్ణయం తీసుకుందాన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన కుల గణన సామాజిక సర్వే లో ఎస్సీ ల జనాభా 15 శాతం నుండి 18 శాతం వరకు పెరిగిందన్నారు. పెరిగిన ఎస్సీ ల జనాభా ప్రకారం 18 శాతం పెంచి ప్రభుత్వం మరో చారిత్రాత్మక మైన నిర్ణయ తీసుకొని ఎస్సీ లకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కును కాపాడాలన్నారు.



# మల్లన్న దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్

**అలాగే కొండపోచమ్మ ను దర్శించుకున్న అభి గౌడ్**

**కొమురవెల్లి, జూలై 12 (జనంతోడు)**

మాజీ ఎన్. ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ప్రస్తుత జనగామ జిల్లా R.T.A మెంబర్ చిలువేరు అభి గౌడ్ చేరియల్ లోని కోమరవేల్లి మల్లన్న స్వామిని ,కొండ పోచమ్మ దేవాలయాలను దర్శించుకొని జిల్లా మరియు రాష్ట్ర సుఖసంతోషాలతో ఉండాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా నడుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకున్నాం అన్నారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ ఆ భగవంతుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యురాలు శ్రీ బాల లక్ష్మీ ప్రోత్సాహంతో రాష్ట్ర రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ దివేనలతో మరియు నా జిల్లా నాయకుల సహకారంతో నాకు ఈ పదవి రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఇదే విధంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో నిరంతరం ఉండేలా దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాం అన్నారు. నాకు పదవి వచ్చినక మొదటి సారి ఆలయానికి రావడం దానికి ఆలయ అధికారులు మరియు పార్టీ మిత్రులు సహకరించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. అందులో ముక్యంగా మొదటి నుండి నాతో పాటు NSUI సహచరుడిగా పనిచేసిన సతీష్ కి, అశోక్ కి మరియు శ్రీశైలం కు కృతజ్ఞతలు తెలిపారు.








# డ్రై డిఎస్ఆర్ పద్ధతి భవిష్యత్ సాగు విధానాలకు మార్గదర్శకం

**డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ సిద్దిపేట జిల్లా ఏరియా మేనేజర్ సాయికుమార్**

**నంగునూరు, జులై 12 ( సిద్దిపేట పవర్ )**

నంగునూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన రైతు లింగా రెడ్డి, తిరుపతి రెడ్డి పొలం వద్ద శనివారం రోజు డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో మెట్ట వరి సాగు డెమో కార్యక్రమం విజయవంతంగానిర్వహించబడింది. ఈ పద్ధతిలో భూమిని బురద చేయకుండా, నేరుగా పొడి దుక్కిలోనే వరి విత్తనాన్ని మరియు ఎరువుని ఒకేసారి యంత్ర పరికరం ద్వారా వేస్తూ విత్తడం జరిగింది.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఏరియా మేనేజర్ సాయికుమార్ మాట్లాడుతూ డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో కూలీల ఖర్చు లేకుండా, తక్కువ నీటి వినియోగం తో వరి సాగు చేయవచ్చును. సాంప్రదాయ పద్ధతి తో పోలిస్తే, విత్తన మోతాదు 1012 కిలోలుదొడ్డు రకాలకు 810 కిలోలు సన్న రకాలకుమాత్రమే పడుతుంది. అని తెలియజేస్తూ రైతులు ఒక్కో ఎకరానికి ₹8,000 నుండి ₹10,000 వరకు ఖర్చు ఆదా చేసుకోవచ్చు. భవిష్యత్ సాగు విధానాలకు ఒకగొప్పమార్గదర్శకంగా నిలుస్తుంది. అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంగునూర్, కోహెడా మండల కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కందికట్ల భార్గవి,అలాగే పలువురు రైతులు పాల్గొని, ఈ ఆధునిక పద్ధతిపై అవగాహన పొందారు.




# పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన బిర్లా పరశురాములుకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్**
**జూలై 12 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన బీర్ల పరుశురాములు 35000, ఆసంగారి రుక్కవ్వ 60000, రాళ్ల బండి మల్లవ్వ 7500, ఇందూరు రేణుక 60000 లకు సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయం లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు ఆరోగ్యకరమైన ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం సహాయం చేస్తుందని ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గుండవెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బంధువుల బాబురావు, యాడారం భాస్కర్ గౌడ్,సద్ది రాజి రెడ్డి, పరికి బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ బాల్ లింగం కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట న్యూస్ జూలై 12 ప్రతినిధి**

అక్బర్ పేటభూంపల్లి మండలం చిట్టపూర్ గ్రామం సీనియర్ జర్నలిస్టు సిద్ధిని బాల్ లింగం గారి తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు.శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

**చేర్యాల, జూలై 12 (సిద్ది-పేట పవర్)**



బీ సీ రిజర్వేషన్ లు 42% పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం తూ తూ మంత్రంగా సాగుతుంది అని చేర్యాల మండల నాయకులు శనిగరం లక్ష్మణ్ తెలిపారు..అదే విదంగా మొన్న కేబినెట్ లో బిల్లు చేసి రాష్ట్రపతి కి పంపారని, అంతకు ముందు కూడా పంపిన బిల్లు కు ఇంత వరకు రాష్ట్రపతి నుండి ఆమోదం లభించలేదు అని, ఇప్పుడెలా ఆమోదింపచేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం తెలపాలని శనిగరం లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని బి సి రిజర్వేషన్ ను కచ్చితంగా 42% అమలు చేసి ఎన్నికలను హై కోర్టు ఇచ్చిన గడువు లోపు పెట్టాలని లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు..





# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం

- **కాంగ్రెస్ ప్రభత్వం పేదల ప్రభుత్వం**
- **సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**సిద్దిపేట పవర్**

ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నేరవేరుతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండల కేంద్రంలోని తడకపల్లి గ్రామంలోఇందిరమ్మ పథకం లబ్ధిదారుల పక్కా ఇళ్ల నిర్మాణ పనులను ఆయన భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి, బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్గ సతీష్ గౌడ్, దాస అంజన్న,పూజల గోపిక్రిష్ణ,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్,సాయి ప్రతాప్,రాకేష్,రజని,సన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సొంత అత్తను హత్య చేయించిన అల్లుడు

**పోలీస్ కమిషనర్అనురాధ**

నిందితుల వివరాలు 1 తాళ్ల వెంకటేష్ తండ్రి మల్లయ్య, వయస్సు 32 సంవత్సరములు, గ్రామం పెద్ద మాసంపల్లి మండలం తొగుట.

2 తాళ్ల కరుణాకర్ తండ్రి సత్తయ్య వయస్సు 29 సంవత్సరాలు, గ్రామం పెద్ద మాసంపల్లి మండలం తొగుట.

తొగుట మండలం పెద్దమసాన్ పల్లి కి చెందిన తాళ్ళ వేంకటేష్తండ్రి మ్మల్లయ్య, తేది 07.07.2025 నాడు తన అత్తమ్మ అయిన తాటికొండ రామవ్వను,ఎదో గుర్తు తెలియని వాహనం గుద్ది చంపి వెళ్ళిందిని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు పరిచి విచారణ ప్రారంభించిన తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు, సిబ్బందితో రెండు టీమ్స్ ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు.కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు టెక్నాలజీ ఉపయోగించి అల్లుడైన తాళ్ల వెంకటేష్ను విచారించగా జరిగిన సంఘటన మొత్తం తెలియపరిచినాడు. తన స్నేహితుడైన కరుణాకర్ కు 1,30,000/ వేల రూపాయలు అప్పుగా ఇచ్చినాడు, పౌల్ట్రీ ఫార్మ్ పెట్టి, మరియు వ్యవసాయం చేసి సుమారు 22 లక్షల వరకు నష్టం వచ్చింది. ఈ సంవత్సరం మార్చి నెలలో వికలాంగురాలు అయిన మా అత్తమ్మ తాటికొండ రామమ్మ భర్త రంగయ్య, వయస్సు 50 సంవత్సరాలు, గ్రామము సిద్దిపేట గారి పైన ప పోస్ట్ ఆఫీస్ లో సంవత్సరానికి 755 రూ. కట్టి 15 లక్షల ఇన్సురన్సును , SBI బ్యాంకు లో సంవత్సరానికి 2000 రూ. కట్టి నలభై లక్షల యాక్సిడెంట్ పాలసీ ఇన్సూరెన్స్ చేయించినాడు. మరియు రైతు బీమాకు సంబంచి 5,00,000 లక్షల రూపాయలు వస్తాయని కరుణాకర్ తండ్రి పేరు మీద ఉన్నటువంటి 28 గుంటల భూమిని కూడా అత్తమ్మ పెరుపైనా చేపించినాడు. ఏదైనా వెహికల్ తో తన అత్తమ్మను గుద్ది గుత్తి చంపేసి ప్రమాదవశాస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు మొత్తం తీసుకుందామని ఒక పథకం ప్రకారం తన ఒక్కడి వల్ల ఇది కాదు అని ఒకరోజు తాళ్ళ వెంకటేష్, తాళ్ల కరుణాకర్ దగ్గరకి వెళ్లి పై విషయం చెప్పిమా అత్తమ్మని నువ్వు కారుతో గుద్ది చంపితే నువ్వు ఇవ్వవలసిన 1,30,000/వేల ఇవ్వనవసరం లేదు మరియు ఇన్సురెన్స్ డబ్బులు వచ్చాక వాటిని చెర్రీ సమానం పంచుకుందామని చెప్పగానే కరుణాకర్ ఒప్పుకున్నాడు. తేదీ 07072025 నాడు 0930 గంటలకు కర్ణాకర్ కు వాట్సాప్ కాల్ చేసి ఈరోజు మా అత్తమ్మను పెద్ధమాసన్ పల్లి కి తీసుకొని వస్తాను ఆమెను చంపడానికి వెహికల్ తీసుకొని తుక్కాపూర్ కి రమ్మని కర్ణాకర్ కి చెప్పగా, కర్ణాకర్ సిద్దిపేట లో కార్ ఓన్ డ్రైవింగ్ ఇచ్చేవారి దగ్గర కు వెళ్లి THAR వెహికల్ నం TS 18 G 2277 ని రోజుకు Rs:2500 రూలకు కిరాయి మాట్లాడుకొని పెట్టి దాని యొక్క నెంబర్ కనిపించకుండ దానికి TR నెంబర్ గల స్టిక్కర్ అతికించి తుక్కాపూర్ గ్రామానికి కొద్ది దూరంలో వెంకటేష్గురించి ఆగినాడు పది నిమిషాల తరువాత తాళ్ల వెంకటేష్నాకు whatsappలో ఫోన్ చేసి మా అత్తమ్మను మా యొక్క భూమి వద్ద రోడ్డుపైన TVS XL ఆపి తన రోడ్డుపైన కూర్చుండ బెట్టి నేను పొలంలోనికి వెళ్ళి నాను. నువ్వు వచ్చి గుద్ది చంపేయ్ అని చెప్పగా వెంటనే కర్ణాకర్ తారు వెహికల్ నడుపుకుంటూ అక్కడ రోడ్డు మీద కూర్చున్నటువంటి రామవ్వను తారు వెహికల్ తో గుద్ది అక్కడ నుంచి వేగంగా వెళ్ళిపోయి ఖమ్మం పల్లి రోడ్డు వద్ద కారు ఆపి వాట్సాప్ కాల్ లో తాళ్ల వెంకటేష్ కు ఫోన్ చేసి మీ అత్తమ్మను గుద్ది చంపేసినాను నువ్వు వెళ్లి చూసుకో అని చెప్పినాడు. అక్కడనే కారు నెంబరు ప్లేట్ కు అంటించిన TR స్టిక్కర్ తీసివేసి పారేసి సిద్దిపేటకు వెళ్లి కారు అప్పగించినాడు. గజ్వేల్ ఏసిపి నరసింహులు ఆధ్వర్యంలో ఇట్టి కీలకమైన కేసును చేదించిన తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంత్ రావు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ మేడం గారు అభినందించి రివార్డ్ అందజేయడం జరిగింది.




# బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి...

- **కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు...**
- **ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన..**
- **నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు..**
- **ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు.. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు.. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు.. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు... బీరప్ప టెంపుల్ అనంత సాగర్ 32లక్షలు సీతా రామ చంద్ర స్వామి టెంపుల్ రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని చెప్పారు.



# ఘనంగా ఆది జాంబవంతుని జయంతి..

మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... ఘనంగా ఆది జాంబవంతుని జయంతి పండుగ నిరవించారు. ఆది జాంబవ మహారాజు జయంతి సందర్భంగా... స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రాత్రి ఆ మహానీయుడి చిత్రపటానికి ముఖ్య అతిథిలచే జ్యోతి ప్రజ్వలన, మహిళలచే దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ వేముల మల్లికార్జున్ మహారాజ్ మాట్లాడుతూ కామధేనువు పుట్టక ముందు, కల్పవృక్షమూ పుట్టకముందు, నారాయణుడు పుట్టక ముందు, నవ గ్రహాలు పుట్టక ముందు, ముప్పది మూడు కోట్ల మంది దేవతలు పుట్టకముందు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులూ పుట్టకముందు, స్వయంభువుడై వెలసిన, మానవ సమాజ సృష్టి కర్త, ఆది దీపం, ఆది దేవుడు, జంబూద్వీప రాజ్య నిర్మాత ఆది జాంబవ మహారాజ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎం జె ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మంద బాబు మహారాజ్, కవి, రచయిత పొన్నాల బాలయ్య మహారాజ్, వివిధ సంఘాల నాయకులు పెద్ద మాతరి బాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గుర్రాల శ్రీనివాస్, డిఎస్పీ నాయకులు రవిబాబు, పరమేశ్వరి మహారాణి, ప్రసన్న మహారాణి, పరమేశ్వరి , ఎం జె ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి రాజన్ మహారాజ్, నాయకులు ఉద్యోగస్తులు దేవయ్య మహారాజ్ , మహేష్ మహారాజ్, మల్లేశం, బాలరాజ్ , ప్రవీణ్ రాజ్, ప్రభాకర్ మహారాజ్ అశోక్ మహారాజ్, మాదిగ విద్యావంతులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




# సైబర్ నేరానికి గురై, 68 వేలను కోల్పోయిన రైతు....

**తక్షణమే స్పందించి 51 వేలను ఫ్రీజ్ చేసిన సైబర్ పోలీసులు...**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 12 ప్రతినిధి**

బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామంటూ గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకును రెండుసార్లు తెరవడంతో ఒక రైతు రూ.68,000 కోల్పోగా, తక్షణమే స్పందించిన సైబర్ పోలీసులు నేరగాడి ఖాతాలో ఉన్న 51 వేలను నిలుపుదల చేసిన ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కే.కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం అప్పనపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు సెల్ఫోన్ కు ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ నుంచి మాట్లాడుతున్నామంటూ గుర్తుతెలియని అగంతకులు రైతుకు ఫోన్ చేశారు. మీరు వాడుతున్న క్రెడిట్ కార్డుకు ఇంటర్నేషనల్ చార్జీలు వర్తిస్తున్నాయని, వాటిని తగ్గించుకోవాలంటే మీ సెల్ఫోన్లో సెట్టింగ్స్ మార్చుకో...

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలి..

**వెదురు పరిశ్రమల సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్**

**సిద్దిపేట, పవర్:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని వెదురు పరిశ్రమల సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్ కోరారు. వెదురు పరిశ్రమల సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన తుమ్మల శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ నేత టీపీసీసీ నెంబర్ భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం , బిసి నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన పదవిని, బాధ్యతగా భావించి తమ జాతికి సేవ చేయడం జరుగుతుందని తెలిపారు. 16 సంవత్సరాల నుండి తన జాతికి సేవ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందని దరిపల్లి చంద్రం తెలిపారు. మా సిద్దిపేట ప్రాంతానికి చెందిన వ్యక్తిని మహేంద్ర మేదరి సంఘం గుర్తించి వెదురు పరిశ్రమ సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షుని గా బాధ్యతలు అప్పగివ్వడం మాకు ఎంతో గర్వకారమని తెలపడం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు రాములు ఐలయ్య సత్యనారాయణ , సిద్దిపేట పట్టణ కౌన్సిలర్ రియాజ్ పాల్గొన్నారు.

